International Journal for Multidisciplinary Research (IJFMR)

E-ISSN: 2582-2160 ● Website: www.ijfmr.com ● Email: editor@ijfmr.com

# Root Forms of Sanskrit
# సంస్కృతం – ధాతువులు

**Dr. Bashetty Latha**

Lecturer in Telugu, Kurnool. A.P.

"భారతస్య ప్రతిష్ఠేద్వే, సంస్కృతం సంస్కృతిస్తిథా" అని పెద్దలన్నట్లుగా ప్రపంచంలోని గొప్ప భాషల్లో సంస్కృత భాష అత్యంత ప్రాచీనమైన భాష సంస్కృత సాహిత్యం అనేక ప్రాచీన జ్ఞాన సంపదలను కలిగి ఉంది. ఉదాహరణకు వేదాలు, పురాణాలు, వైద్యం, శాస్త్రాలు, ఉపనిషత్తులు, కావ్యాలు, వ్యాకరణం మొదలైనవి. సంస్కృత భాషాభాగాల లో ప్రత్యేకస్థానం కలదు వ్యాకరణానికి. సంస్కృతం అంటే 'సంస్కరించబడిన' భాష అని అర్థం. ఎలాంటి తప్పులు లేకుండా ఏర్పడిన భాషకు కారణం, మూలం – సంస్కృత వ్యాకరణం.

సంస్కృత భాష నేర్చుకోవాలి అన్న అభిలాష కలవారు తప్పకుండా ఈ ధాతువులను గురించి తెలుసుకోవాలి . సామాన్యంగా ధాతువు అంటే క్రియాపదం అని అందరికీ తెలిసినదే. అయితే సంస్కృతంలో భాష ధాతుజన్యమైన ది. ఎక్కడా దోషాలు లేనటువంటి భాష సంస్కృతభాష. అలాంటి భాష యొక్క పుట్టుక ఈ ధాతువుల నుండి పుట్టిన ది అని చెప్పాలి.

ధాతువు : క్రియ యొక్క మూలరూపాన్నే ధాతువు అని అంటారు. క్రియా విభక్తులు, కృత్ప్రత్యయాలు చేరడాని కి వీలైన ప్రకృతిని ధాతువు అని అంటారు.

ఉదా : చేసెను – ఈ పదంలో 'చేసె' అనే పదం ధాతువు.

'ను' అనేది దానికి తద్ధర్మార్థంలో

ప్రథమ పురుష ఏకవచనంలో వచ్చిన ప్రత్యయం (క్రియావిభక్తి).

ఈ ధాతువులు రెండు రకాలు.

1. పరస్మైపద ధాతువులు
2. ఆత్మనేపద ధాతవులు

ఈ ధాతువులు వాక్య నిర్మాణంలో క్రియాపదాలకు ఉపయోగిస్తాం. ఈ పరస్మైపద, ఆత్మనేపద, ధాతువులకు మొత్తం పది (10) లకారాలు ఉంటాయి.

'లకారః' అంటే కాలం అనే అర్థాన్ని సూచించడానికి ధాతువుకు (క్రియకు) చేరేది లకారం అవుతుంది. ఇది ధాతువుకు భిన్న కాలాలను మరియు భిన్న అర్థాలను సూచిస్తుంది. ఈ లకారం – 10 రకాలు. అవి :

1. లట్ (వర్తమానేలట్) : వర్తమానకాలంలో ప్రయోగం చేసేటప్పుడు, మాట్లాడేటప్పుడు ఈ లట్ లకారాన్ని ఉపయోగిస్తారు. ఇప్పుడే జరిగే కాలం.

ఉదా : పఠతి = చదువుతున్నాడు / చదువుతున్నది.

ఇక్కడ పఠతి పరస్మైపది ధాతువు. అంటే కేవలం ఇతరుల కోసం చేసే క్రియలను, ధాతువులను పరస్మైపది ధాతువులంటారు. కేవలం తన కోసం చేసే ధాతువులను ఆత్మనేపదులు అంటారు. ఇంకా ఉభయపదులు కూడా ఉ ంటాయి. అంటే రెండు రూపాలను కలిగి ఉండే ధాతువులు అన్నమాట. వీటినే 'ఉభయపది' అంటారు. అంటే వీటి లో తనకోసం చేసుకొను అర్థంతో పాటుగా ఇతరులకోసం చేసే అర్థం కూడా కన్పించాలన్న మాట.

ఉది : నడవటం, నడుచుకోవటం

ఇక్కడ ఇవి రెండు వేరేవేరే అర్థాన్నిచ్చే ధాతువులు కాబట్టి ఉభయపది కాదు. ఉభయపది ధాతువుకు పరస్మైప ది, ఆత్మనేపదిలో అర్థం ఒకటే అయి ఉండాలి.

తెలుగులో గమనించినట్లైతే

వచ్చుట – పరస్మైపది

పడుకొనుట – ఆత్మనేపది

పాడుట/పాడుకొనుట – ఉభయపది

ఉభయపదులకు కొన్ని ఉదాహరణలు :

1. పట్టాడు, పట్టుకున్నాడు
2. కుట్టింది, కుట్టుకొన్నది
3. కొన్నాడు, కొనుకొన్నాడు
4. చేసింది, చేసుకొన్నది
5. కట్టాడు, కట్టుకొన్నాడు
6. వేశాడు, వేసుకొన్నాడు

ఈ విధంగా తెలుగు క్రియాపదాలల్లో 'కొను' అనే పదాంశం క్రియతో కలిసి ఉన్నట్లైతే ఆ పని చేసే వ్యక్తి తన కోసం చేసుకున్నట్టు అర్థం వస్తుంది. ఇదే విషయం సంస్కృతంలో కూడా

ఉంది. ఏదైనా ఒక క్రియను ఎదుటివాళ్ళ కోసం చేస్తే అది పరస్మైపది.

ఏదైనా ఒక క్రియను తన కోసం చేస్తే 'ఆత్మనేపది'

తెలుగులో 'కొను' అనే ప్రత్యయం చేరడం వల్ల ఆత్మనేపదిని గుర్తించవచ్చు. మరి సంస్కృతంలో గుర్తించడానికి కూడా ప్రత్యయాలు ఉంటాయి.

ఉదా : 'పఠతి, పఠతః, పఠంతి'

ఈ విధంగా 'తి', 'తః' 'అంతి' అనే ప్రత్యయాలతో కల్గి ఉంటే అవి పరస్మైపద ప్రత్యమాలు.

ఆత్మనేపద ధాతువులకు చివరిలో తే, ఇతే, అంతే అను ప్రత్యయాలు వస్తాయి.

2. ఇంక '10' లకారాలలో రెండవది 'లిట్'.

లిట్ : 'పరోక్షేలిట్' – అంటే భూతకాలంలో జరిగిన పనిని తెలియజేసేది 'లిట్' లకారం.

ఉదా : పరస్మైపది : చకార = చేశాడు / చేసింది అని అర్థం భూత కాలంలో జరిగిన పనిని సూచించడం.

ఆత్మనేపది : చక్రే = చేసుకున్నాడు / చేసుకున్నది.

3. లుట్ : అనద్యతనభవిష్యేతిలుట్ = రేపటి గురించి కాకుండా ఈ రోజు రేపటి కాలాన్ని సూచించేటప్పుడు ప్రయోగిస్తాము.

ఉదా : పరస్మైపది : కర్తాస్మి = చేస్తాను

ఆత్మనేపది : కర్తాహే = చేసుకుంటాను

ఈ విధంగా రేపటి, భవిష్యత్‌ను సూచించేటపుడు లుట్ లకారాన్ని ప్రయోగిస్తాము.

4. లృట్ : భవిష్యతి లృట్ = ఇది ఈ రోజులోని భవిష్యత్ కాలాన్ని సూచించేటప్పుడు లృట్ ప్రయోగిస్తాము.

ఉదా : పఠిష్యతి = చదువుతాడు / చదువుతుంది – పరస్మైపది

పఠిష్యతే = చదువుకుంటాడు / చదువుకుంటుంది – ఆత్మనేపది

5. లేట్ : ఈ లకారాన్ని వేదాలలో మాత్రమే ప్రయోగిస్తారు.

"లేట్‌లిజ్ఞే" – అంటే ఆజ్ఞ, కోరడం మొదలైన అర్థాల్లో ప్రయోగిస్తారు.

6. లోట్ : విద్యాశీరర్థాలలో లోట్. ఆశీర్వార్థంలో ప్రయోగిస్తారు.

ఉదా : గృహాంగణేషు కుసుమలతాః శోభన్తాం

అర్థం : ఇళ్ల ముంగిళ్ళలో పూలలతలు శోభించునుగాక.

7. లఙ్ : అనద్యతన భూతే లఙ్. భూతకాలంలోని క్రియలను తెలియజేస్తుంది.

ఈ రోజుకి ముందు జరిగిపోయిన భూతకాలంలో ప్రయోగించడం.

ఉదా : గ్రామా : పురా ప్రశాంతజీవనేన అశోభన్త

అర్థం : పూర్వకాలంలో గ్రామాలు ప్రశాంత జీవనంతో శోభించినవి.

8. లిఙ్ : ఇది 1. విధిలిఙ్ – ఇది రెండు రకాలు

2. ఆశీర్లిఙ్

1. విధి లిఙ్ – ఆజ్ఞ ఇవ్వడం, కోరడం

ఉదా : యది అహం ధనీ భవయేయం తర్హిధర్మేణ శోనేయం

అర్థం : ఒకవేళ నేను ధనవంతున్ని అయితే ధర్మతో శోభింతును.

2. ఆశీర్లిఙ్ : ఆశీర్వాదర్థంలో

ఉదా : దేశః అయం సుభిక్షేణ శోభిషీష్ట

అర్థం : ఈ దేశం సుభిక్షంతో శోభించును గాక.

9. లుఙ్ : సాధారణ భూతకాలే లుఙ్. సాధారణ భూతకాలంలో లుఙ్ లకారం ప్రయోగిస్తాము.

ఉదా : హనుమతో మథనాత్ పూర్వం అశోకవనితా అశోభిష్ట

అర్థం : హనుమంతుని మథనానికి ముందు అశోకవనం శోభించినది.

10. లృఙ్ : హేతు హేతుమద్భావాదిలింగ్ నిమిత్తమే భూతే భవిష్యతి వా లృఙ్. ఇది ఇలా అయి ఉంటే, జరిగ ఉంటే అది అలా అయేది / జరిగేది అనే అర్థంలో ప్రయోగిస్తారు.

ఉదా : యది శ్రమజీవీ అభవిష్యం తర్హిధనీ అశోభిష్యే.

అర్థం : ఒకవేళ శ్రమజీవినై ఉండి ఉంటే అప్పుడు ధనవంతుడై శోభించేవాణ్ణి.

ఈ విధంగా ఈ పది లకారాలను ధాతువు దగ్గర ప్రథమ, మధ్యమ, ఉత్తమ పురుషలకు, ఏక, ద్వి, బహువచనాలకు అర్థం చెప్పుకున్న మాదిరిగానే పోల్చుకొని అర్థం చెప్పుకోవచ్చు. ధాతువులకు (రూట్) అర్థాలు మారుతున్నా, చివరగల భాగాలకు అర్థాలు మారవు అని గ్రహించాలి.

ఆధారగ్రంథాలు :

1. సంస్కృతవాణి – డా. సముద్రాల వేంకటరంగ రామానుజాచార్యులు, రోహిణి పబ్లికేషన్స్ – 1997.

2. తెలుగు వ్యాకరణం – యం. విశ్వనాథరాజు, నవరత్న బుక్ సెంటర్, 1998.

3. http://samskrta-pathamala.com

4. బాలవ్యాకరణం – చిన్నయసూరి – 2012.